ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

ఏప్రిల్ 2015

సంపుటి : 21 **244** సంచిక : 4

రాజధాని నిర్మాణం కన్నా, రహదారుల నిర్మాణం కన్నా తెలుగు భాషా నిర్మాణం జరగాలి!

ప్రతీ పాఠశాలలోనూ తెలుగు బోధనం జరగాలి, ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ 'తెలుగు'కే అధిక ప్రాధాన్యతనివ్వాలి!

తెలుగు భాషకు అన్యాయం జరుగుతుందనీ, తెలుగువారికి ఆదరణ లేకుండా పోతుందనీ, తెలుగువారికి ఉద్యోగాలు లేకుండా పోతున్నాయనీ నినదించినది చూడలేక పొట్టి శ్రీరాములు గారి ప్రాణార్పణం చేసుకున్నారు. అటుతరువాత ఆంధ్రరాష్ట్రం సిద్ధింపచేసుకున్నాం.

రాష్ట్రం సాధించుకున్నారు కాబట్టీ, మద్రాసు విడిచి, మీ రాష్ట్రానికి వెళ్ళండి అన్నారు మద్రాసు ప్రభుత్వాధినేతలు. నెహ్రూగారు రాజధానీ నిర్మాణం ఫలానాచోట, రాజధాని నిర్మించుకోండనీగానీ, కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని గానీ నోరువిప్పలేదు, చెప్పలేదు.

అప్పటికప్పుడు ప్రకాశం పంతులుగారు కర్నూలును రాజధానిగానూ, గుంటూరును హైకోర్టుకు గానూ నిర్దేశించుకుని, కట్టుబట్టలతో కర్నూలు వెళ్ళిపోవడం చరిత్ర మనకు చెప్పిన సత్యం. అలా మనం పెంచుకున్న మద్రాసును విడిచిపెట్టాం.

ఆంధ్రరాష్ట్రం యేర్పడి అరవై ఏడు సంవత్సరాలైంది. తెలుగువారి శ్వాసయైన మాతృభాష అభివృద్ధికి కృషి జరగనేలేదు. భాష దిగజారుడుతనానికీ దోహమిచ్చినట్లు క్రమంగా క్రమంగా పెరిగిన సంవత్సరక్రమములు 67యని చెబుతున్నాయ్! 67 ఉగాదులు గడిచాయ్.

మధ్యలో ఆంధ్ర రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా విస్తరిల్లి విస్తరిల్లి హైదరాబాదును రాజధానీ నగరంగా ఆశలు పెంచుకుంది. మరల రాజధానీ నగరం లేని సీమాంధ్ర సీమయింది. తెలుగు భాష, సంస్కృతీ విషయ ప్రస్తావనం జరగడం లేదు. నవమాసాలు కావస్తున్నప్పటికినీ రాజధాని ఏర్పడలేదు. నిరతము రాజధాని ఊసేగానీ, తెలుగు భాషా సంస్కృతాభివృద్ధి ఊసు లేదు. సీతారామ కళ్యాణం యెక్కడ జరుపాలా – యను సమస్య యేర్పడి ఒంటిమిట్ట రాముడు కనికరించడంతో సీతారామ కళ్యాణం జరిగి, సీతారాముల శిరసున అక్షింతలు వేసి కళ్యాణం జరిపించారు. సీమాంధ్ర రాజధానీ సమస్య తెగకుండా ఉన్నది. ఎక్కడ ఏ నగరాలకు వెళ్ళినా, భవనాల్ను పెంచుకోవడమే తక్క మాతృభాషను గూర్చి మాట్లాడినవారు లేరు. కాబోయే రాజధాని విషయంగా. ముఖ్యమంత్రి ప్రకటనను చూచి పెక్కుమంది పౌరులు పరిశ్రమల వాళ్ళు విరాళాలను కొల్లలుగా కురిపించారు. రైతులు మూడు పంటలు పండే పొలాలను రాజధానీ నగర నిర్మాణం కోసమిస్తామని ముందుకొచ్చారు. ముందు ముందేవి వ్యవసాయం చేసి పంటలెలా పండిస్తామన్న రాగభావం లేకుండా త్యాగభావం జూపుతూ ముందుకు వచ్చారు. ఇంకెవరెవరో విరాళాలిస్తూ ముందుకు వచ్చారు.

అద్దరినున్న విజయవాడ ఇద్దరినున్న గుంటూరులను కలపవచ్చుననుకున్న కృష్ణమ్మ ఆశలు నెరవేరేట్లు తోచడం లేదు. మధ్యలో గోతులు తీసి స్తంభాలు నాటి ప్రవాహానికి ఆటంకం కల్గించే ఇంజనీర్లు, పనివాళ్ళ శూలపోటులు తగ్గెకదాయని కృష్ణమ్మ తల్లి కిమ్మనకుండా ఉన్నది.

ఇలాటి ప్రశాంత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వాన్ని రాజధానీ నిర్మాణం కోసం వేల కోట్లు ధనం సహాయం చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఓ మహజరు పంపింది. కాంగ్రెసు ప్రభుత్వం ఆలోచనారహితంగా చేసిన రాష్ట్ర విభజన ఆర్థిక బంధాలకు గురి చేసింది. ఉద్యోగులకు జీతాలు యివ్వాలి కావున సత్వర సహాయం చేయమని కూడా సీమాంధ్ర ప్రభుత్వం అభ్యర్థించింది.

కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రం విభజనం చేస్తూ రాజధాని విషయం పట్టించుకోకపోవడమేమీ కొత్త కాదు. అరవై ఏడేళ్ళ క్రితం నెహ్రూ చేసిన పనినే ఆ ఇంటి కోడలు సోనియా తు.చ. తప్పకుండా చేసిన సోనియా, నెహ్రు కుటుంబీకురాలే. పార్లమెంటు తలుపులు మూయించి, తీర్మానం చేయడం జరిగింది.

ప్రకాశం పంతులుగారు కర్నూలులా సర్దుకుని పోయినట్లే సర్దుకుపోవాలా? నూతనంగా ఏర్పడే రాజధానిని సింగపూరులా, దుబాయిలా నిర్మించాలా న్యూయార్కు లాగా నిన్మించాలనుకోవడాన్ని పునరాలోచనం చేసుకునిపోవడం మంచిదేమో! ననిపిస్తున్నది.

హంపీ రాజులు, చంద్రగిరి రాజులు ఒడయార్లు నిర్మించినట్లు, సామాన్య ఎత్తుగల కార్యాలయ భవనాలను నిర్మించుకోవడం లేదా అక్కడున్న భవనాల్లోనే కార్యాలయాలను నిర్వహించుకునే మార్గమాలోచించడం మేలనిపిస్తున్నది.

పంట పొలాల్లో రాజధానీ భవనాలు నిర్మిస్తే, తిండి ధాన్యాలకు 'కటకట'లాడవలసి వస్తుంది. దిగువ తరగతి మధ్య తరగతి పౌరులు మిడతల్లా మూడిపోతారు. ఆహార కరువు వొస్తుంది.

హైదరాబాదులో అంతంత ఉన్నతమైన భవనాలను నిజాము సుల్తానులు కట్టారు. రియల్ ఎస్టేటు వారు, ప్రత్వమూ వారు, హోటళ్ల వారూ పెద్ద పెద్ద భవనాల్ను కట్టారు. తెలుగుదేశం పరిపాలనలో ఐ.ఐ.టి. హైటెక్ సిటీ అంటూ ఆంధ్రాలోని డబ్బంతా హైదరాబాదులో పోసారు. రెండు నగరాల్లో ఉన్న కొండలన్నీ పిండి చేసారు. వీటినన్నిటినీ పోగొట్టుకుని వీటికి మించినట్లు నిర్మిస్తామనడం కోడి పందేలాటవుతుంది.

ప్రభుత్వం తెలుగుభాషను అభివృద్ధి చేసే మార్గాన్వేషణం చేయాలి. తెలుగులో చదివితే భవిష్యత్తుకు ధోకా ఉండదనే భరోసా కల్పించాలి. రాష్ట్రప్రభుత్వం, పిల్లల తల్లితండ్రులూ కలిసి తెలుగును రాజభాషగా తీర్చిదిద్దిన నాడేభాషను బ్రతికించుకో కలుగుతుంది. భాష పోతే జాతి పోతుందని దిగులు ఉండాలి! క్లాసికల్ భాషగా గుర్తించిన 'తెలుగు'కు మనం ఒరగపెట్టిన దేవీ లేదు. అందరిలోనూ తపనం ఉండాలి. రాష్ట్రేతర భారతీయులతో మాట్లాడడానికి హిందీ – అంతర్జాతీయంగా యెదుగుదలకు ఆంగ్లమూ అవసరం. త్రిభాషా సూత్రం మనుగడ కూరుస్తుంది. తెలుగు అధ్యయనంపై ఆసక్తి కలుగుతుంది; అనురక్తి పెరుగుతుంది.

బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు

Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com
YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-

ఆర్యవైశ్య వంశోద్భవులు వర్ధిల్లాలి!

ప్రముఖాంధ్ర రెండు దశాబ్దాలు వర్ధిల్లడానికి మద్రాసులోని ఆర్యవైశ్య కులోద్భవులెందరో చేయూతనిచ్చారు!

ఆధ్యాత్మిక సంపన్నుడు, అజంతా వంటి మంచి మనసుగల కనిగెలుపుల శంకరరావు ఉదారతోన్నత ప్రముఖాంధ్ర అభ్యున్నతికి కారణమైంది. ఆయన చేస్తున్న కార్యక్రమాలు చెప్పాలంటే పది పేజీలైనా కావాలి.

నాణ్యమైన మనసూ, శాస్త ఉదార గుణ సంపన్నుడు నాదెళ్ళ సంపత్‌జ్యువెలరీ ప్రసన్నగారు.

గోపురం, పసుపు కుంకుమల సౌభాగ్యరాశి, సుగుణ యశోమూర్తి వై.వి. హరికృష్ణ ఎవర్నీ ఈయనతో పోల్చలేం. సుగుణాల ప్రోలు.

నారాయణుడు లేని ప్రదేశం లేదన్నట్లు నారాయణ గుప్త ప్రమేయం లేని వైశ్య సంస్థ లేదు. గోటేటిని స్వర్ణ పుష్పాభిషేకం చేసిన ఘన సంపన్నుడు.

మనోహర గుణ సంపన్నుడు ఎం.మనోహరశ్రేష్ఠి - ఆయన కుమార మనోహరుడు ఉదయకుమార్ (గిరి స్టేషనరీ ఎంపోరియమ్)

శ్రీ శృంగేరీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థమహాస్వామి చరణుల ఉపదేశం!

దుష్టుల సహవాసాన్ని త్యజించండి!



మానవునికి మనస్సు ప్రధానమైనది. నియంత్రణలో ఉన్నప్పుడు అది ఆనందాన్ని అందిస్తుంది. అయితే అదుపు లేనప్పుడు దుఃఖానికి కారణమవుతుంది. ఉదాహరణకు దుష్టుల సాంగత్యం మంచిది కాదు. కాని చాలామంది అలా దుష్టుల సాంగత్యానికి లోనవుతున్నారు.

బర్చు అనే వ్యక్తి ఓ రాజుగారి నమ్మకస్థుడైన సేవకుడు. రాజుగారికి అతనంటే చాల ఇష్టం. అది చూసి ఓర్వలేని కొంతమంది మంత్రులు అతనిని అపహరించి, అడవిలోకి తీసుకుపోయి వదిలిపెట్టారు. రాజుగారితో బర్చు చనిపోయాడని చెప్పారు. రాజగారు ఆ విషయాన్ని నమ్మారు.

కొన్ని రోజుల తరువాత రాజుగారు వేటకు వెళ్ళినప్పుడు బర్చుని చూసారు. అయితే తన మంత్రులు బర్చు చనిపోయాడని చెప్పారు కాబట్టి అతడు చనిపోయాడని భావించి, కనుపడినది బర్చు దెయ్యమనుకొని, అతనిని అడవిలోనే ఉంచి, తాను వెళ్లిపోయాడు.

దీనినే సహవాస దోషం అంటారు. మనస్సు దుష్టుల సాంగత్యంతో ప్రభావితం అయితే, లేదా దురాశకు లోనయితే, శ్రుతివాక్యాలు కాని గురూపదేశం కాని ఉపయోగపడవు. వాటిని ఆ వ్యక్తి పట్టించుకోడు.

పురుషాపరాధమలినా ధిషణా నిరవద్య చక్షురుదయాపి యథా ।
న ఫలాయ భ్రుచ్ఛవిషయా భవతి శ్రుతిసంభవాపి తు తథాత్మని ధీఃII

గురూపదేశంతో సత్పురుషుల సహవాసం లభిస్తుంది. దుష్ప్రభావానికి దూరమవుతాడు. చిత్తశుద్ధి ఏర్పడి ఆత్మజ్ఞానానికి అర్హుడవుతాడు. మంట పెరిగితే పొగ మొదలైనవి దూరమైనట్లు గానే.

పురుషాపరాధ విగమే తు పునఃప్రతిబన్ధకవ్యుదసనాత్సఫలా ।
మణిమన్త్రయోరపగమే తు
యథా సతి పావకాద్భవతి ధూమలతా II

ఈ విషయాన్ని అందరూ గ్రహించి మనస్సు నుండి దోషాలను తొలగించుకొని చిత్తశుద్ధిని పొందుదురుగాక అని ఆశీర్వదించుచున్నాము. ●

ఇరవై సంవత్సరములుగా ప్రముఖాంధ్ర

మా(న)స పత్రికను అందుకుంటూంటే ప్రపంచ దేశాల వారున్నారు. పదమందిలో ఒకరైనా ప్రోత్సాహక చందా పంపిస్తూంటే - మేమింక శక్తివంతంగా భాషా సేవ చేయగలుగుతాం. విదేశాలకు పంపుతూన్న పత్రిక ఒక్కదానికి రూ. 45/-లు రవాణా ఖర్చు అవుతున్నది. ఇలా అభ్యర్థనలు చేస్తూన్నప్పుడూ నూటికీ ఒకరైనా స్పందించరా - అనే చిగురాశ కల్గింది.ఒక్కొక్కరికి ఉత్తరం వ్రాయాలంటే రూ.25/-లు ఖర్చు పెట్టాలి. ఖర్చుల్లో ఉంటూ మరో ఖర్చును పెంచుకోవడం - ఇంకనూ కష్టం.

ప్రముఖాంధ్ర చదివే వారందరూ ఆర్థిక స్తోమత కలవారే. విదేశస్థులైతే రూ.2016కు సమంగా పంపిస్తూంటే (ఆ)వేదనం ఉండదు.

20 సంవత్సరములుగా ప్రముఖాంధ్ర అందుకుంటున్న వారికిదేమంత భారమైన మొత్తం కాదు, భారమనుకుంటే రూపాయి కూడా భారమే!!

స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా తమిళనాడు, పుదుచేరిల శాఖల అధిష్ఠానమూర్తి
పి.ఎస్. ప్రకాశరావు

మాధుర్యము కోసం పరితపించే నాలుకా ! నీకొక మంచి మనిషిని పరిచయం చేస్తాను; వినుకో!

కాకినాడ వాడ నుంచీ వచ్చిన వారెందరో భారతదేశంలో ఉన్నత స్థానాలకు ఎదిగి, బుధజనుల మదికి వొదిగి, తెలుగు విఖ్యాతిని పెంపు చేసారు. దుర్గాబాయమ్మ, బులుసు సాంబమూర్తి ప్రభృతులు కాకినాడ వాడవారే, అలాటి కాకినాడను జాతిపిత గాంధీ, నెహ్రూ, పటేల్, పట్టాభి, ప్రకాశం పంతులు, దేశభక్త కొండా వేంకటప్పయ్య వంటి మహామహులు కాంగ్రెసు మహాసభలకు కాంగ్రెసు కార్యకర్తలతోబాటు కాలినడకన నడిచి, యువతలో దేశభక్తిని, మాతృభాషాను రక్తిని ప్రేరణ కల్గింపచేసిన పుణ్యభూమి కాకినాడ.

అలాటి శిష్ట విశిష్ట భూమి నుంచి వచ్చిన వాడు పి.ఎస్.ప్రకాశరావు మహోదయుడు. ఆయన గోదావరి జిల్లాలవాడనీ, తెలుగును చక్కగా మాట్లాడుతారనీ – స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా చెన్నయ్ చరిత్రలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా ఉంటూ, స్థానిక, కళా సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిసి, నా మనసు తెల్లకలువలా వికసించినదనాలో; ప్రభాసిల్లినదనాలో, ఏమో తెలియని ఆవందాన్ని నా నాలుకపై నర్తనం చేసింది.

నెందరినో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ చూస్తూంటాను. నా కంటికి అందరూ మంచి వాళ్ళ గానే కన్పడతారు. జనకమహారాజు వంటి సౌజన్య రాజేంద్రుడు–మహర్షి విశ్వామిత్రా– ఎందరెందర్నో నా నా మనోనేత్రం నుంచీ చూస్తుంటాను. మనో చిత్రముగ దర్శిస్తూంటాను. శ్రీరామచంద్రుణ్ణి చూచిన కొద్దీ చూడాలనెడి అనురాగం అధికమవు తూంది. నా మనసు బ్రహ్మధ్యానము కూడా మరచిపోతుందంటారు జనకుడు. ఏంవిటని చెప్పను. 83 ఏండ్లకు చేరిన నా మనసులోని కొన్ని సనాతన భావాలు అంత సులువుగా అదృశ్యం కావడం లేదు.

అయన్ను సాహస్రాక్షుడూ, సహస్రపాదుడూ అని అననుగానీ–ఆయన సహస్ర పాదుడూ ఆఫ్ స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా– చెన్నయ్ నగర ప్రధాన కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ పి.ఎస్. ప్రకాశరావు, పెండ్యాల సూర్యప్రకాశరావుగారని యెరుక.

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా– అన్ని జాతీయ బాంకులకన్నా అధికతరహా బ్యాంకు, మూలాల్లోకి వెళ్ళినపుడు–స్టేటుబ్యాంకు పూర్వనామధేయం ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా– అని తోస్తున్నది. నా చిన్నప్పుడు ఇంపీరియల్ బాంకు మేనేజర్లు వస్తున్నారంటే చాలు–పౌరులు పుట్టలు పుట్టలుగా చూడడానికి వచ్చేవారు. కొందరు రైతులు, గ్రామాధికారులైతే దేశమేలే నాయకుడైనా–ఓ తల్లికి బిడ్డడే అన్నట్లు–వారందరి అర కొర అభ్యర్థల్ని ఆదర హృదయంతో ఆయన పరిశీలించేవాడు. న్యాయమైన మహజర్లకు న్యాయం కలిగేట్టు చేసేవాడు.

స్వాతంత్రం సిద్ధిస్తూ, సిద్ధిస్తూండే సమయంలోనే భారతప్రభుత్వం– తన ఏలుబడి లోకి తీసుకుని స్టేటుబాంకు ఆఫ్ ఇండియాగా పేరు పెట్టింది. తెల్లదొరలూ, వారి తరువాత వెలమదొరలూ అధిష్ఠించిన అత్యున్నతాధికారస్థానాల్ని, కడిగిన ముత్యా ల్లాంటి తెలుగువారు బాధ్యతల్ని వహించి, ఆంధ్రదేశంలోని మారుమూలల్లో సహి తమూ జనులకందుబాటులో బ్యాంకు ఉండేట్లు శాఖలను విస్తరింపచేస్తూ వచ్చారు.

నేనెరిగున్నంతవరకూ చెన్నయ్‌లోని ప్రధాన స్టేటుబాంకు ఆఫ్ ఇండియాలో చీఫ్ జనరల్ మేనేజర్ పదవినధిష్ఠించిన వారిలో జనంతో మమైకమైన వ్యక్తి, విశాల పరిజ్ఞానం కలవాడూ, శుద్ధమైన స్వచ్ఛమైన గోదావరీ పరివాహిక తెలుగును అనర్గళంగా మాట్లాడకల్గిన ప్రజ్ఞాధురీణుడు శ్రీమాన్ పి.ఎస్. ప్రకాశరావుగారొక్కరే. స్థానిక తెలుగు సాంస్కృతిక సభల్లో సాకల్యంగా సరళంగా మాట్లాడేవారు, సౌమనస్యంగా కలిసి మాట్లాడేవారూ పి.ఎస్.ప్రకాశరావుగారొక్కరే యని– మా విలేఖరీ చెప్పాడు, కార్యక్రమసారధులూ చెప్పారు. మూడు, నాలుగు వందల యేండ్లు గల చెన్నయ్‌లో, మూడు నాలుగు వందల యేళ్ళనుంచి ఉంటున్నది తెలుగువాడే. ఎందరో అన్యభాషీయుల్ని, తన హృదిలో పెట్టుకుని అభివృద్ధిలోకి తీసుకువెళ్ళినవాడూ తెలుగువాడే!

తెలుగువాడు! తన జీవితంలోనే గాకుండా ఇతర జీవితాల్లో కూడా వెలుగు నింపుతూ. తనవలే వాడు జీవించాలని పక్షపాత రహితంగా పర్తించే విభవంకల

విమల హృదయుడు–ఉదయాద్రి నుంచీ తనకు తానే వెల్తురు రేకలతో ముందుకు వచ్చి, చుట్టూ ఉన్న చీకట్లను తొలగించుకుంటూ– నడినెత్తికి వచ్చేసరికి– భేషజాలకు వశ్యుడు గాకుండా సమవర్తిగా వెలుగును ప్రసాదించే దివాకరుడు.

చెన్నయ్ స్టేట్‌బ్యాంకు పరిధిలో తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రశాఖలన్నీ ఏలుబడిలో ఉంటాయ్. రు 1,35,000 కోట్ల వ్యవహార శైలి క్రమ శైలిలో నడుస్తుంది ఓమన్ ఇండియా దేశాల సమైక్య భాగంగా ఎస్.బి.ఐ మాక్యూరై ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ఫండు నెలకొల్పబడడంలో ప్రకాశరావుగారి నేర్పుదల ఉన్నది. VIOM నెట్‌వర్కు, మోజర్ బేర్‌పవర్, ఆధునిక పవర్, జి.ఎం.ఆర్, ఎయిర్ పోర్టు, సహోమ్ రెన్యూబుల్ ఎనర్జీ–మున్నగు సంస్థల ప్రేరణల్లో డిప్యూటీ, సి.ఇ.ఏ.గా గణనీయమైన కృషి చేసారు.

చెన్నయ్‌లోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ పదవికి ముందు ముంబైలోని స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా కార్పొరేటర్ జనరల్ మేనేజర్‌గా పనిచేసారు. ఆయన ఉత్తరభారతంలోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహణాధి కారిగా గణనీయమైన కృషి చేసారు.

ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి తెలుగు భారతిని అన్నట్లు తెలుగును మరువలేదు; తెలుగువారిని మరువలేదు. తెలుగుభాషా సంస్కృతులను మరువలేదు. వీటికి తోడు వారి మోమున తొలి పొద్దువంటి నవ్వు రేకలు చెరిగిపోలేదు.

ప్రకాశరావుగారి సతీమణి 'విజయ' కావడం వల్లనేమో– ఆయన ఉద్యోగ సాంసారిక జీవితం వసంతంలా భాసిల్లుతూంది. ఈ రెండు మనసుల కలయికకు చిహ్నంగా– ఆ యింటి కంటి వెలుగు చిరంజీవి వంశీకృష్ణ.

ప్రత్యక్షంగా ప్రకాశరావుగారిని చూస్తే యింకెన్ని అనుభూతులు వెల్లడించే వాణ్ణో శతాయుష్మాన్‌భవ– సంజీవశర దశ్శతం అంటూ ఆశీర్వదిస్తున్నాను. ●

సంగీత సద్గురువు మాండలిన్ రారాజు రుద్రరాజు సుబ్బరాజు గారికి గురువందనం!



వీణాగాయత్రి – ఆనాటి సభలో చెబుతూ – సుబ్బరాజు గారు వీణ వాయించేవారన్న విషయం ఆ వూరివాడినైన నాకే తెలియదు. ప్రియా సిస్టరు – గురువుగారు సితారా వాయించేవారంటే మరీ ఆశ్చర్యం కలిగింది. మరో ముఖ్య విషయాన్ని విశదమొనరిస్తూ – గురువుగారికి కోపమనేది లేదనీ, ఎవరైనా నోరు పారేసుకున్నప్పటికినీ చిరు నగవుమోము, కొంచెమైనా చిట్లించని కళ్ళూ వారి సొత్తే. ఒకసారి ఒకావిడ గురువుగారి వద్దకు రుసరుసలాడుతూ వచ్చి, బుసబుసల సవ్వడితో తిట్టుతూ వెళ్ళిపోయింది. మరొకరైతే ఆమెను ఉతికి ఎండేవాసేవారు. గురువుగారేంవీ మాట్లాడ లేదు. మోదంగా ఉండే మోము ఖేదపడలేదు. (నిజం చెప్పాలంటే – సామ్యంగా చెప్పే సొక్రటీస్) శాంతమూర్తియని చెప్పడానికి అక్షఱాలే లేవు. తిరిగి ఆవిఁడే వచ్చి గురువుగారికి క్షమాపణ చెప్పింది. ఆవిడ కోపించినప్పుడు ఎలా ఉన్నారో, ఆవిడ క్షమాపణ చెప్పినప్పుడూ ఆయనలానే ఉన్నారు.

కళల కాణాచి పాలకొల్లు. ఎందరో కళాకారులు పుట్టిన కళాక్షేత్రం. ఎందరో రచయితలు పాలకొల్లు నుంచే మద్రాసు వచ్చారు, ఎందరో నటులు వచ్చారు. ఎందరో నిర్మాతలు వచ్చి తెలుగు సినిమా క్షేత్రాన్ని మూడు పూవులూ, ఆరు కాయలుగా పండించారు. గజల్ శ్రీనివాసు అక్కణ్ణుంచి వచ్చినవాడే! ఎస్.ఎం.కేతా, సత్యనారాయణ, రామారావు, గంగాధర్ – దాదాపు 1000 చిత్రాలకు పబ్లిసిటీ డిజైనర్ ఈశ్వర్ అక్కడివాడే!

సంగీత సద్గురువు, సంగీత సామ్రాట్ అనినా సముచితంగానే ఉంటుంది. రుద్రరాజు సుబ్బరాజు గారు పాల్లుకొల్లునుంచీ మద్రాసు రావడమే గాకుండా, ఎందరో పసివయసువాళ్ళని (అంటే అప్పటికి మీసాలు మొలవని వాళ్ళని మద్రాసు తెచ్చి, తన యింట్లో వారికి వసతి కల్పించి, వాసస్థలములనిచ్చీ – మాండలిన్ అనే పాశ్చాత్య వాయిద్యంపై, కర్ణాటక సంగీత రాగాలను పండించి, ఆ బాలకు లందర్నీ మాండలిన్ విద్వాంసుల్ని చేసారు. అలా అఖిల ప్రపంచంలో మాండలిన్ శ్రీనివాస్‌గా విఖ్యాతగావించిన విద్వన్మూర్తిగా తీర్చినది రుద్రరాజు సుబ్బరాజుగారే! స్వార్థమెరుగని మహామనిషి, మహా విద్వాంసుడు – ఆయనెరుగని సంగీత వాయి ద్యము లేదు. వాయిద్య నిపుణులుగా భారత, భారతేతి ప్రాంతాల్లో రాణించినవారు లేరు.

మాండలిన్ స్వరం కన్నా మృదుమైనవాడు యు.పి.రాజు

తాను గొప్ప సంగీత గురువైనప్పటికినీ మాండలిన్ శ్రీనివాస్ కచ్చేరీలలో వెనుక కూర్చుని – నాటక నటునికి ప్రామిటింగు యిచ్చినట్లుగా ఘణతుల్ని చెప్పేవారు. అలా వెనుకనున్న విద్వన్మణిని – వెనుకగానే ఉం చేసారు. అందుకాయనేఁమీ బాధపడలేదు. తనకు పేరు రావాలని ప్రాకులాడలేదు. సం గీత కార్యక్రమముల్లో ఎటువంటి ప్రాచుర్యము లేని మాండలిన్ తెచ్చి, ఎనిమిది తొమ్మిది వయసు గల పిల్లల్ని తీసుకునివచ్చి వాళ్ళను విద్వాంసులుగా తీర్చిదిద్దిన ప్రఖ్యాతి ఒక్క **రుద్రరాజు సుబ్బరాజు గారికే దక్కుతుంది.**

ఆయనకు కోపంగానీ, ప్రచారంలోకి రావాలనే తపనగానీ లేదు. తపన లేనివానికి వేదన ఉండదు, తనవద్ద రాశురాశులుగా ఉన్న సంగీత పణతులను, మెలకువలను పదిమందికి చెప్పాలి, పలువుర్ను విద్వాంసులను తయారుచేయాలి అన్నదే ధ్యేయం. రాగరాజు త్యాగరాజుకు సంగీతమెంత ప్రాణమో, రుద్రరాజు సుబ్బరాజుకూ అంత ప్రాణమే – అంతటి ఆరాధనమే.

పాలకొల్లు పట్టణాన్ని త్యాగరాజ నిలయంగా తీర్చిదిద్దాలని – అహరహమూ కృషి చేశారు. త్యాగరాజ ఉత్సవాలను జరిపించారు. ఎందరో సంగీత విద్వాంసుల్ని మద్రాసు, తంజావూర్‌ల్లాంటి సంగీత క్షేత్రాల్నుంచీ పాలకొల్లు తీసుకుని వెళ్లారు.

తాను సంగీతం నేర్చుకున్న చెంబై వైద్యనాథ్ భాగవతార్‌ని మనఃఫలకంపై నిలుపుకున్నారు. త్యాగరాజ కృతులన్నీ అవగాహన చేసుకున్నారు, ఆవాహన చేసుకున్నారు. ఇవన్నీ తనివితీరకేఁమో – తన ఏకైక పుత్రునికి 'త్యాగరాజు' అని పేరు పెట్టుకున్నారు. తమిళనాడులో వాడవాడలా త్యాగరాజులున్నారు. నిజానికి వారు చూపించినంతగా త్యాగరాజుపై అభిమానం మనం చూపడం లేదు.

సంగీత విద్వాంసులెవరికీ మాండలిన్ ఉందని తెలియదు. వారి కచ్చేరీలకు మాండలిన్ అవసరం లేదు. రుద్రరాజు సుబ్బరాజు గారు గాత్ర సంగీతపు శ్రావ్య, స్వర, లయ, ఘణతుల్నే గాకుండా వివిధ వాయిద్యాలను వాయించే వారు. తనకభ్యా సం లేని వాయిద్యములను కూడా చేబట్టి వాయించేవారు. తాననుకున్న రాగము తాననుకున్న రీతిలో – ఆ వాయిద్యమే పలికించేవరకూ విడిచిపెట్టేవారు కాదు.

త్యాగరాజానుగ్రహముంటూ ఏ వాయిద్యముపై రాగమును పలికించవచ్చుననీ, కర్ణాటక సంగీతమునుపకరించిన వాద్యము లేదనీ సుబ్బరాజుగారే ఆద్యుడయ్యారు. కానీ సంగీతలోకానికీ సత్యమెందుకు విదితం కాలేదో తెలియలేదు. త్యాగరాజు వారు తన సంగీతమును శ్రీరామచంద్రునికే దత్తం చేసినట్టు – రుద్రరాజు సుబ్బరాజు గారి సంగీత ప్రజ్ఞనంతా త్యాగరాజుకే సమర్పించారు. తన ఏకైక సంతానానికి త్యాగరాజుయనే పేరుపెట్టారు. అతడిప్పుడు వడపళనిలోని కుమరన్ కాలనీలో 'మధు క్లినిక్' పేరిట వైద్యుని (డాక్టరు)గా సేవలందిస్తూన్నాడు. విదేశాలు తిరిగి కూడా తండ్రి ఉన్న చెన్నయ్‌కే తిరిగి వచ్చి–ఆ స్థానంలోనే 'క్లినిక్"ను నిర్వహిస్తున్నాడు.

సుబ్బరాజు గారి వద్ద మాండలిన్ విద్యనభ్యసించిన యు.పి.రాజు, యు. నాగమణి దంపతులు – మాండలిన్ సంగీత కచ్చేరీలో నిష్ణాతులు కావడమే గాకుండా శాస్త్రీయ మాండలిన్ శిక్షణా స్థానము నెలకొల్పి, అనేకానేకమంది పసి(డి) వయసు పిల్లలకు మాండలిన్ శిక్షణ యిస్తూ, తమంతటివారిగా తయారుచేస్తున్నారు. వారి శిష్యుల మాండలిన్ కచ్చేరీలను నేను ప్రత్యక్షంగా కూర్చుని శ్రవణం చేసాను. వారికి ప్రచారం లభిస్తే – ఒక్కొక్క శ్రీనివాస్‌గా విశ్వ వ్యాప్త లవుతారు. కావాలన్నదే నా ఆశీస్సు. ఇంతకన్నా నాకున్న గరిష్ఠాభిమానం– ఎంతోమంది మాండలిన్ విద్వాంసులకు మార్గదర్శి, గురువైన రుద్రరాజు సుబ్బరాజుగార్ని తలచినవారు లేరు; కృతజ్ఞత చూపినవారు లేరు.

రాజు అనురాగమణి నాగమణి

శ్రీరామచంద్రుణ్ణి – ఋషులు ప్రశ్నించినప్పుడు కృతజ్ఞతను మించినదేదీ లేదన్నారు. అందుకే ఆయన్నందరూ 'మర్యాదరాముడు' యని కీర్తించారు.

మాండలిన్ విద్వాంసులైన యు.పి.రాజుయు, నాగమణి దంపతులు (వారూ పాలకొల్లు నుంచీ వచ్చినవారే) త్యాగరాజునగర్‌లోని శ్రీరామకృష్ణా ఇన్ఫోసిస్ హాలులో సుబ్బరాజుగారి పట్ల గల అమేయ గౌరవ వాత్సల్యములతో 'గురుస్మరణమ్' సభను విజయవంతంగా జరిపారు. వీణా గాయత్రి ముఖ్య అతిథిగా జరిగిన సభలో రుద్ర రాజు సుబ్బరాజు గారి శిష్య ప్రశి(శు)లు గురువందనం చేయగా విద్వన్మణులు ప్రియ సిస్టర్సు చక్కని గానకచ్చేరీతో రెండు గంటలపాటు ఆనంద గానామృతాన్ని పంచారు. గురుస్మరణం చేసినవారూ చిరాయురారోగ్య సంపన్నులౌతారు. యు.పి. రాజు నాగమణి దంపతులు చిరాయు రారోగ్య సంపన్నులౌతారు. యు.పి.రాజు నాగమణి దంపతులు చిరాయురారోగ్యము లతో వర్ధిల్లాలనీ, మాండలిన్ ఖ్యాతి తెచ్చిన సుబ్బరాజుగారి పేరు కూడా ప్రచారం కావించాలనీ కోరుకుంటున్నాం. ఈ సభకు సుబ్బరాజు గారి కుమారుడూ, కోడల్ను రావింపచేయడం అభినందించదగిన విషయమే. ●

గళం కలం కలిసిన పాటల పూదోటను పూయించిన
విద్వాన్ కోట శ్రీరామచంద్రమూర్తి

ఎక్కడ ఏ మూల తెలుగు సభ జరిగినా గంతేసి వస్తారు, గొంతెత్తి పాడతారు. అందరూ తనవాళ్ళే అనుకుంటాడు. ఎవ్వరిని చూచినా పులకించిపోతాడు; తనువంతా ప్రేమను పులుముకుంటాడు.

సీ॥ పుట్టిల్లు కోవూరు, మెట్టినిల్లు కరేడు
శ్రీ సుబ్రహ్మణ్యపు శ్రీమతమ్మ
చిన్ననాటి నుండి చెన్నుగ పెంచియు
మంచి బుద్ధులు నేర్పి మాకు నమ్మ
పదిమంది సంతానమందియు నేర్పుగ
సంసారమీదిన సాధ్వియమ్మ
కొఱతేది లేకుండ కులవృద్ధి చేసిన
పంతులు భార్య పద్మావతమ్మ
ఆ.వె.: కోట వంశకీర్తి కొనయాడజేసియు
మంచి కొలువులందు మమ్ము నిలిపి
ఆగిపోయె జన్మ సాగిపోయునుయమ్మ
మాన్యచరితవమ్ము మరువనమ్మ

– తన పుట్టి పెరిగిన ఉనికినీ, జననీ జనకుల చరిత వివరములను ఒక సీస పద్యములో అత్తరు నింపినట్లు చెప్పిన వ్రాయసకాడు – విద్వాన్ కోట శ్రీరామ చంద్రమూర్తి వివరించుటలోనే బమ్మెర పోతన వంటి చమత్కృతి ఉన్నది.

నా తెలుగు తల్లి నను పోషించింది
చెన్నయ్‌లో ఉద్యోగాన్ని కల్పించింది
ఘనకీర్తులందించి సేవ చేయమన్నది
ఆ తల్లి ఋణమును తీర్చలేనట్టిది –

– అంటాడు చెన్నపురిని గూర్చి పురివిప్పిన నెమలిలా ఆనందకందితుడవుతాడు. అల్ప సంతోషి, అజాతశత్రుడు – అనురాగ ఆత్మీయతలాయన సొత్తు.

శతాధిక పద్యములు, గీతములు వ్రాసినప్పటికినీ పుస్తక రూపము నోచుకో లేదంటాడుగానీ – నే జూచిన తెలుగు సుమాలు గ్రంథంలో 114 సుమాలమాలను దండగా కూర్చి తెలుగుతల్లి మెడలో దండగా వేసిన కోదండరామమూర్తి కోట శ్రీరామచంద్రమూర్తి – గ్రంథముగా రాకపోతేనేమి పదునైన పలు పత్రికల్లో ప్రచురితమైనాయి. పలు తెలుగు సభావేదికల్లో శ్రవణమై, శతసహస్రాది, చంద్ర తారకల్ను మురిపించాయి.

భాష సులభంగానూ, సరళంగానూ, సుందరంగా, సహజత్వముట్టిపడేట్టు వ్రాయడం శ్రీరామచంద్రమూర్తి తెలుగు సుమమాలలోని కవితల్లోనే చూసాను.

ఎందరో 'అమ్మ' గురించి వ్రాసారు – నేనూ వ్రాసాను. మాక్సింగోర్కీ కూడా వ్రాసాడు. కొంతమంది పేజీలకు పేజీలో వ్రాసారు. కోట శ్రీరామచంద్రమూర్తి వ్రాసిన కన్నతల్లి కవితలో కన్నపేగు ప్రేమను వ్రాస్తూ,

మద్రాసు ప్రోగ్రసివ్ యూనియన్ హైయ్యర్ సెకండరీ స్కూల్‌లో
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటూ

మాతృభాషా పరిమళాల అల! భావ మధురిమల అల, విస్తృతార్ణవ తీరం నుంచీ విమలంగా గొంతెత్తి, గంతేసి చెప్పిన బంతుల వంటి పదాలు, పంక్తి భోజనానికేతించినట్లు. కవితా కామినీ చేలాంచలాల కొస మెరుములూ, మూరెడు దూరంగా సాగి బారెడు భావాన్ని యతిప్రాసరసధురిని నరనరంలో నెత్తురులక యతిలేయించే చెరుకు కణుపుల మధ్యనుండే మధురత రుచి చూపించే కవితాఝరులున్నాయ్.

ఝంకారం చేస్తూ పూలపై పరుగిలిడే తుమ్మెదలా, నిదానంగా తెట్టె నిర్మించుకొనేట్టుండే తేనెటీగలా – అనిపించే తెలుగు సుమాల్నొకపుత్తంలో చదవడం ఒక రకమైన వుత్ప్రేక్షణ కల్గించింది. నాకు తెలుగు దాహోర్తి తీరనట్లే కోట శ్రీరామచంద్రమూర్తికి మాతృభాషా దాహోర్తి 114 గీత పద్యాలతో తీరలేదేమోననిపించింది.

శ్రీరామచంద్రమూర్తీ! నీవు తెలుగు సిరా చంద్రమూర్తివి – వెయ్యేండ్లు ఆయురారోగ్య ఐశ్వర్యములతో వర్ధిల్లుమయ్యా!

'కన్న తల్లి ప్రేమ ఎన్నలేనిది, పది నెలలు మోసి పెంచుతున్నది
చెన్నగుపదాల వర్ణింపలేనిది, శతమానం భవతని దీవించునట్టిది
శైశవం నుండి బాల్యం వరకూ ఉగ్గు పోసి గోరుముద్దలు తినిపించింది
అమ్మనాన్న పదాలను పల్కించింది, చిన్న పాదాలెట్టించి నడిపించింది

– ఎంత భావం, ఇసుమంతయినా అవసరం కాని అక్షఱం వాడకుండా, అందరని హృదయపీఠాల్లో సింహాసానాధిష్టురాలైన సరస్వతమ్మ యిచ్చిన అక్షరసంపదను, అత్యుక్తికి ఎరగాకండా –పదిలంగా అమ్మ కడుపును చల్లగా పొదివి పట్టుకుని చెప్పడం 'కోట' వారి సుమాలులో చూసాను –

చదువుకునే పిల్లల్ని పాఠశాలల పిల్లల్లారా అని సంబోధిస్తూ –

ఎల్లలు లేని మీ ఉల్లములోన తెలుగుతల్లిని కొనియాడండిరా అంటారు.
గోడపై ఎన్ని పిడకలు చరిచితేనేవి పూజలందుకున్న గొబ్బి పిడకంత
ముచ్చట గొలుపుతుందా, గోముగ ఉంటుందా?
దేశమాతకు నమస్కరించి తెలుగు చరితను చెప్పెదనురా.
అరవై నాలుగు లలిత కళలలో ప్రఖ్యాతిజెంది ప్రగతినొందెరా
తెలుగు తీపి చక్కదనం పరభాషలలో కానరాదురా –
తెలుగు సంస్కృతి గొప్పదనం వర్ణింప పదములు చాలవురా!

– అంటూనే వంద పుటల్లో చెప్పిన సారాంశాన్ని నాలుగు పాదాల్లో చెప్పారు.

జయతు జయతు భారతి
నమ్రత వర్తి నమస్కృతి
సూనృతభాషిత గుణవతి
భూసిత నుత బ్రహ్మ సతి
మధుర కవిత లిఖిత ప్రణీత
రంజిత రసమయి నిపుణత
హావభావ రవ – వినోదిత
సుమన సహన సు–శోభిత

ఈ సురహిత సుమనస సుందర సాహిత్య ప్రకటహరిత సాహిత్యం చూచినప్పుడు – దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి–జయ జయ భారత జనయిత్రీ–దివ్యధాత్రి–గేయము స్ఫురణకు వస్తూంది. బకించంద్రుని వందేమాతరం గుర్తుకు వస్తూంది, సుందర తెలుంగు అన్న తమిళ భారతి కవి, అప్పయ్య దీక్షితులూ తలపునకు వస్తున్నారు.

బోధక వృత్తి మూడు, నాలుగు దశాబ్దములు చేసిన హాలికునికి – పదసౌరభం – సంపెంగ పుష్పమునాఘ్రాణించినట్లే ఉంటుంది. ఇది నాలుగైదు దశాబ్దములకు చెందిన వారి కలం అంత ఘాటు మైకాన్ని పుట్టిస్తుంది.

టంగుటూరి సూర్యకుమారి ఓ 3 దశాబ్దములు క్రితం పాడిన – మాదీ స్వతంత్రదేశం – మాది స్వతంత్రజాతి – అన్న చందాన –

తెలుగు గడ్డ జనితులం – తెలుగు మాత బిడ్డలం
భరతమాత పాలనలో పెరుగుతున్న పౌరులం
దేశభక్తిని ప్రకటించే భావితరాలనేతలం
అమ్మ ప్రేమ చూరగొన్న మనమందరదొకే కులం – (మిగతా 9వ పేజీలో)

జి.(ఆర్.టి) రాజేంద్రుని ఆనందమోహనుడు జి.ఆర్. అనంత పద్మనాభుడు

ఆ నవ్వున అమాయకత్వం ఉన్నది.
ఆ నవ్వున నిష్కపట్వం ఉన్నది.
ఆ నవ్వున ఆత్మీయత ఉన్నది.
ఆ నవ్వున అందర్నీ ఆనందపరిచే ప్రతిభ ఉన్నది.
ఆ నవ్వున గౌరవం ఉన్నది.
ఆ నవ్వున సమస్తం దాగి ఉన్నట్లుంటుంది.
– ఆ నొసట కుంకుమబొట్టు – దానికి పైన వీభూతి దిద్దిన అడ్డబొట్టు.

జి.ఆర్.టి. మెగా నగల దుకాణంలో ప్రవేశించ గానే నవ్వుతూ పలుకరించే – బాలసుబ్రహ్మణ్యేశ్వ రుడా అన్నట్టు ఉంటాడు. కానీ అతని పేరు అనంత పద్మనాభం జి.ఆర్.టి. సంస్థల అధినేత జి. రాజేంద్రన్ పెద్ద కుమారుడు జి.ఆర్.అనంత పద్మనాభన్. ఆనంద్ అంటారు.

జి.రాజేంద్రన్ తన కొమరులిరువురికీ నేర్పిం చిన ఆనంద ఉపాసన అంత గొప్పది. అతడు నాకు మరొక శ్రేయఃకాముకుడైన డి.వి.సాయినాధ్ గుప్త (అశోకా కెమికల్ అండు టాయిలెట్ వర్కు) అల్లుడు. సాయినాధ్ గుప్త పెద్దమ్మాయిని పరిణయ మాడినవాడు. వాళ్ళ వివాహానికి నేను వెళ్ళి ఆశీర్వ దించడమే గాకుండా 'వివాహ వైభవ ప్రశస్తి'పై పుస్తకాన్ని వ్రాసి, ప్రచురించి వివాహ వైశిష్ట్యాన్ని వ్యక్తపరిచారు. ఆ దంపతులకు పుత్రోదయం జరిగిన సందర్భంలో జి.ఆర్.టి. హోట ల్‌కి వెళ్ళి ఆశీర్వదించి, ఆతిథ్యం పొంది వచ్చాను.

ఒకరకంగా అనంత పద్మనాభన్ నాకు ఉభయ వంశాల పరిచయం కలవాడు. కనిపిస్తే ప్రేమతో ప్రేమాస్పదిత చిహ్నమైన ఆనందంతో పలుకరిస్తాడు. ఇప్పుడు జి.ఆర్.టి. ఒక నగల వ్యాపారమే కాదు, హోటల్సు, రిసార్ట్సు, విద్య, వ్యవసాయం అనేక రంగాల్లో పరిధిని విస్తరింపజేసుకున్నది. ఇంజనీరింగు కళాశాలలను స్థాపిం చింది. అనంత పద్మనాభుడు తన పర్యవేక్షణా పరిధుల్నీ – నిర్మలమైన ఆనందమూ, నిశ్చలమైన మనస్సుతో, నిబద్ధతతో – జి.ఆర్.టి.ని విస్తరింపచేయడంలో స్థిత ప్రజ్ఞతో వ్యవహరించడం అస్మదాదుల నెంతగానో ఆనం దింపజేస్తున్నది.

జి.ఆర్.టి. మెగా నగల షోరూములో కనిపించడు గానీ, కనిపిస్తే అతడు పంచినట్లుగా ఆనందం, ఆప్యా యతలను మరొకరు పంచలేరు. అందుకే అతనికి అనంత పద్మనాభుడనే పేరు అక్షరాలా అమరినట్లున్నది.

భూరి విరాళాలు విషయం చెప్పనవసరం లేదు. జి.ఆర్. అనంత పద్మనాభన్ కరకమలముల మీదుగా ఒక కోటి రూపాయలను కాన్సర్ ఇనిస్టిట్యూట్‌కి విరాళ మిచ్చారు. శంకరనేత్రాలయ కొక కోటి రూపాయలు అనంత పద్మనాభన్ చేతులమీదుగా ఈయబడింది. లక్షలు, రెండు లక్షలూ, ఐదూ పది లక్షల రూపాయల విరాళమిచ్చి నది లెక్కే ఉండదు.

వంద చేతులతో సంపాదించి, వేయి చేతులతో ధర్మకార్యాలు చేయాలి. ఇచ్చినదానికి పదింతలు సంపాదించుకుంటారన్నది ధర్మశాస్త్రం. మోక్ష మన్నది మీ ముంగిట కొస్తుంది అన్న సత్యానికి అనుగుణంగా పయనిస్తున్న జి.ఆర్.టి.కి మా అభినందనలు తెలుపుతున్నాం. ●

(8వ పేజీ తరువాయి) – టంగుటూరి సూర్యకుమారి వంటి గానకోకిల కోట శ్రీరామచంద్రమూర్తి 'తెలుగు సుమాలు'లోని మణిపూసవంటి గీతాలను ఆలపించి నట్లయిన – రెండు మూడు దశాబ్దాలు జనుల పెదవులపై ఆనందభైరవి కోట రాగంలా హత్తుకునిపోతాయ్.

– ఇంతకీ ఈ శ్రీరామచంద్రుడెక్కడివాడు, ఎక్కడినుంచీ ఇక్కడకు (చెన్నయ్) వచ్చాడని ప్రశ్నించుకున్నప్పుడు హిమగిరి శిఖరాల నుంచీ కన్యాకుమారి వరకూ సుగంధం పరచుకున్న సౌందర్యం నా తెలుగు అన్నవాడు – చెన్నయ్‌కు క్రోసుడు దూరం కూడా లేని నెల్లూరు నుంచి ఒక్క అంగలో రాలేడనుకోవడం తెలివిత్కువ. నెల్లూరులో యస్.యల్.సి. వరకూ, నెల్లూరులోనే వేదసంస్కృత కళాశాలలో బి–విద్వాన్ వరకూ అభ్యసించి, ప్రొద్దుటూరులోని శ్రీ మలయాళస్వామి పండిత శిక్షణా కళాశాలలో పండిత పట్టా పట్టుకుని పొట్టి శ్రీరాములుగారు చదివిన శ్రీ మద్రాసు ప్రోగ్రసివ్ యూనియన్ హైయర్ సెకండరీ పాఠశాలలో మూడు దశాబ్దములకు పైగా తెలుగు పండితునిగా పనిచేసి – యావన్మద్రాసు ప్రాంతాల్లో తెలుగు భాషోన్నతిపై ప్రసంగాలివ్వడం, విద్యార్థుల్లోని అంతర్గతంగా ఉన్న విజ్ఞాన సంపదను పోటీలుపెట్టి వాళ్ళలో ఎంతో పఠనా పటిమనుద్దీపింపచేసిన శ్రీరామచంద్రమూర్తి – పాఠశాల యాజమాన్యంచే ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కరింపబడ్డ శ్రీరామచంద్రమూర్తి – పాఠశాల యాజమాన్యంచే ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కరింపబడడం – బహుధా ప్రశంసించదగిన విషయం. పాఠ్యాంశ నిర్ణయ కమిటీ సభ్యునిగానేగాకుండా వాచక గ్రంథకర్తగానూ, పరిశీలకునిగానూ చెన్నయ్ ప్రాథమికోన్నత విద్యారంగానికి అమోఘములైన సేవలు చేసారు. చెన్నయ్ ఆకాశవాణిలో గళమెత్తి పద్యాలు పాడారు, ప్రసంగాలు చేసారు. వివిధ గ్రంథాల సమీక్షలు చేసారు.

వ్యాసాలూ, గేయాలూ, ఉపన్యాసాలూ – ఏమోమూసగా లెక్కల చిట్టాగా ఉంటే – అవి పరిధి గీసుకుని కూర్చున్న చోటనే ఉంటాయ్ – ఆసక్తికరమైన విశ్లేషణతో ఉంటే రాణిస్తాయనే చిట్కా కనిపెట్టి, తన చిట్టాలో వేసుకున్నాడు. భావాలను వడ పోసినట్టు రచయిత గుణవిశిష్టత పరిమళిస్తుంది. సత్కవిభూషణిగా ఆరాధింప చేస్తుంది. తనకింతగా ప్రోత్సాహాన్నిచ్చిన చెన్నపురి వారి ఆదరణను చూసి ఉప్పొంగిపోయిన కోట – గండికోటంత ఎత్తుకు పొంగిపోయి!

దాతలు చెన్నపట్నపు విధాతలు శాంతపు జ్ఞాననేత వి
ఖ్యాతలు కీర్తి కన్య పరిగీతలు భారత రాగపూతచే
యుతలు భ్రాతలు స్నితలు ఉత్పల సౌగుణశీల మౌచితుల్
భూతల భూసురావళికి పూజ్యవరుల్ పెరుమళు చెట్టియార్

– అబల సంతోషిగా ఇంత అపురూపపు ఉత్పలమాలను మరొకరు చెప్పగలడా?

అదే కోట శ్రీరామచంద్రమూర్తి కృతజ్ఞతా భావం. భరద్వాజ గోత్రీకులందరూ ఉన్నత శ్రేణి వారే, ఉత్తమ భావాలు కలవారే, ఉదార హృదయులు. నెల్లూరుకు చెందిన కోట సుబ్రహ్మణ్యం పద్మావతమ్మ దంపతుల 5 గురు కుమారులు, 5 కుమార్తెల సంతానం కుమారుల్లో నెం. 2 శ్రీరామచంద్రమూర్తి, అనుంగు సతీమణి వరలక్ష్మమ్మ. ముగ్గురి సంతానంలో పెద్ద వాడు చి।। అనిల్‌కుమార్ ఎం.కాం.బి.సి.డబ్ల్యు.ఏ. పట్టమంది హెచ్.బి.యల్. చెన్నయ్ డిప్యూటీ మేనేజర్ – రెండవ సంతానం అమ్మాయి చి।। హరీష యం.కామ్ ఐ.సి.డబ్ల్యూఎలో ఫైండ్ చదువుతుంది. మూడవ సంతానం కుమార్డు చి।। నిరంజన్ కుమార్ డి.ఎ.ఇ., బి.టెక్ ఎం.టెక్ చదివారు – అందకూ విద్యావంతులయ్యారు. మనుమడు సత్యకపీష్ భాస్వంత్ అంటే (మనుమడు కదా) శ్రీరామచంద్రమూర్తి కిష్టుడు కాబట్టి ఆ బిడ్డకే తెలుగు సుమాలు పొత్తము నంకితమిచ్చారు.

సంతానం, మనువలే కాదు – చెన్నయ్‌లోని విల్లివాకం, రాజాజీ నగర్ కావేరి వీధిలోని 21/32–జి2 శ్రీకర్ ఫ్లాట్స్‌లో స్వంత నివాసమేర్పరచుకున్న శ్రీరామచంద్రునికేవి కావాలి. వ్రాసిన గేయాలు, వ్యాసాల్ను గ్రంథాలుగా తీసుకుని రావాలి. తథాస్తు. ఎంతోమంది సాహితీ రసహృదయులున్న చెన్నయ్‌లో కోటవారి మనసు తీరకుండా ఉంటుందా? తీరిపోవాలి అందాం. ●

అమిరినేని సత్యనారాయణ



కృషీవలుల కుటుంబసుంచీ వచ్చినవాడు, కృషినే నమ్ముకున్నవాడు. 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' అనే నానుడిని అక్షరాలా విశ్వశించినవాడు అమిరినేని సత్యనారాయణ. పరుల (ఇక్కడ ఖాతాదారులని భావించాలి) హితైషి. ఆనందము ఆరోగ్యప్రదమని – తాను నవ్వుచు, ఖాతాదారులను నవ్వుల రువ్వించు – సత్యనారాయణుడు – అమిరినేని సత్యనారాయణుడు. మాట మధురము; మనసు మధురము. విభ్రవ మొదవు హృదయాంతరమ్ము – అంచితమైన అమిరినేని వంశజుడు ఆంధ్రాబ్యాంకు నందు అరవిరిసివిచ్చిన మల్లెమొగ్గ. క్లర్కుగా ప్రవేశించి, బొబ్బిలి, గుళ్ళ పల్లి, తెనాలిల్లో పనిజేసి, గుంటూరు జిల్లా ఎల్లలు దాటి, పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు, మరల గుంటూరు జిల్లా పొన్నూ రుల్లో ఆఫీసర్‌గా ఎదిగారు. పది సంవత్సరాల కాలంలోనే ఆయన ఎదుగుదల మేనేజర్ని చేసింది. అమృత లూరు, గుళ్ళాపల్లి, నిడుబ్రోలు పనిచేసి, మరో ఉన్నత పదవితో రాష్ట్రేతర ప్రదేశం కర్ణాటక రాష్ట్ర కూడలి నగరం బెంగు ళూరులోని గాంధీనగర్, రాజాజీనగర్, ఇందిరా నగర్ శాఖల్లో పన్జేసి మరల గుంటూరు జిల్లాకే బదిలీ అయి దుగ్గిరాల, బాపట్ల, ఖమ్మంల్నుంచీ చెన్నయ్‌లోని త్యాగ రాజ్‌నగర్ ఆంధ్రా బ్యాంకు చీఫ్‌మేనేజర్‌గా రావడంతో సత్యనారాయణగారి ప్రస్థానం ప్రారంభమైంది. ఎన్నడూ లేని విధంగా ఖాతాదారుల సమావేశాలు జరుపడం, తేనేటి విందుతో తేనెవంటి పలుకులూ, పలుకరింపులతో ఆంధ్రా బ్యాంకు శాఖాభ్యున్నతికెంత గానో కృషి చేసారు. ఇటు ఖాతాదారులూ, అటు సిబ్బం దినీ రెండు కళ్ళుగా చేసుకుని ఇతర బ్యాంకు ల్లోని ఖాతాలను కూడా రాబట్టుకున్నారు. ఆంధ్రా క్లబ్‌లో ఒక ఏ.టి.ఎం.ను ఏర్పాటు చేసి, అక్కడి వాళ్ళందర్నీ తన బ్యాంకువైపు త్రిప్పుకున్నారు.

ఇక్కడ 'తన' అనడానికో కారణమున్నది బ్యాంకే! బ్యాంకునే అహరహ వాసం చేసు కున్నారు. బ్యాంకు అభివృద్ధినే తన అభివృద్ధిగా డిపాజిట్లను రాబట్టారు.

నేనెరిగినంతవరకూ టి.నగర్‌లోని అన్ని జాతీయ బ్యాంకుల శాఖల్లోనూ, ఆంధ్రా బ్యాంకు శాఖే ఎదుగుదలకు వచ్చిందంటే అమిరినేని సత్యనారాయణగారి కృషే యని చెప్పక తప్పదు.

ఒకరకంగా సినిమా వారి బ్యాంకుగా పేరొందిన త్యాగరాజ నగర్ ఆంధ్రా బ్యాంకుకు సినిమావారంతా హైదరాబాద్ వెళ్ళిపోయినప్పటికినీ – బ్యాంకు గ్లామర్ తగ్గలేదు. అకౌంట్లు డిపాజిట్ల కోసం వారి వారి వాసాలకు వెళ్ళేవారు. వారి వారి మిత్రులకు కూడా చెప్పమనేవారు. ఇంతగా తాపత్రయపడినందువల్లనో యేమో – వీరిని విజయవాడలోని లబ్బీపేట శాఖ అభ్యున్నతికా అన్నట్లు బదిలీ చేసారు. లబ్బీపేటకు వెళ్ళినప్పటికినీ త్యాగరాజనగర్ శాఖలో అకౌంట్ గల వారిని మరువలేదు. ఫోన్లు చేస్తూ, కుశలములడుగుతూ, ఆంధ్రా బ్యాంకుతో అనుబంధం పదలవలదు.నేను అక్కడ లేకపోయినప్పటికినీ ఉన్నట్లే అన్న భావనను సృష్టించిన సత్యనారాయణ వంటి వారిని నేను మరువలేను అని అన్నవారెందరో.

ఆయన మంచితనము, అకుంఠిత కృషీవలత్వమూ – ఆయన్ను కరీంనగర్‌లోని జోనల్ ఆఫీసు మేనేజర్ స్థానం అధిష్టించేట్టు చేసింది. అక్కడ కూడా జిల్లాలోని పరిసర తెలంగాణా ముఖ్య పట్టణాలు పర్యటిస్తూ, ఆంధ్రా బ్యాంకు అభ్యున్నతికి అహరహర కృషి చేస్తున్నారు. ఒకసారి నేను ఫోన్ చేస్తే అదిలాబాద్ వెళ్ళినట్లు చెప్పారు. కరీమ్‌నగర్ వెళ్ళడమూ, అక్కడ సిబ్బందినుత్తేజపరచడమూ, అమిరినేని వారి అనన్య కృషి అయిపోయింది. ఎచ్చోటకు వెళ్ళినా, అదే తన ఊరు, అక్కడివారే తన వారన్న భావనను కలిగిన యీ మంచి మిత్రుణ్ణి, ప్రముఖాంధ్ర అభిమాన పాఠకుణ్ణీ నేను మాత్రం ఎవ్విధంగా మరువగలను! అమిరినేని మలేషియా వంటి ఆసియా దేశాలను కూడా పర్యటించారు.

వ్యక్తి వివరం

అమిరినేని సుబ్బారావు – సరస్వతి దంపతుల అనుంగు పుత్రుడు. గుంటూరు జిల్లా రేపల్లె మండలం లోని నల్లూరిపాలెం గ్రామము. ఆయన తండ్రి సుబ్బా రావు ఆ వూరి సర్పంచిగా గ్రామస్తుల తలలోని నాలు కలా మసిలారు. ఆ గ్రామానికి హైస్కూలు, గ్రంథా లయం, మంచినీటి సౌకర్యం, రోడ్ల అభివృద్ధి వంటి గ్రామోద్ధరణ పనులు చేసారు. ఒక ఎకరం ఆసామి ముప్పై ఎకరాలకు అభివృద్ధి చేసారనగానే భూమిని నమ్ముకున్న భూమి పుత్రుడన్న మాట సముచితం.

సత్యనారాయణగారి శ్రీమతి స్వర్ణలత ఎం.ఏ. పట్ట భద్రురాలు. సత్యనారాయణగారి యిరువురూ కుమా ర్తెలూ, ఒకమ్మాయి జ్యోతి – భర్త అనిల్ కుమార్‌తో అమెరికాలోని బోస్టన్ నగరంలో ఉంటూన్నది. ఆమెకు ఇద్దరు మగ సంతానం. రెండవ అమ్మాయి కీర్తి భర్త రామకృష్ణతో ఐర్లాండ్‌లో ఉంటున్నారు.

అనుంగు శ్రీమతీ, ఆత్మీయతకు మాఱుమూర్తులైన కుమార్తెలిరువురూ – మనుమలిరువురితో – సంసారం ప్రేమ సుధాపూరం అన్నట్లు – నిండు మనసుల కుటుంబం సత్యనారాయణగారి కుటుంబం.

మంచివారిని గుండెల్లో పెట్టుకొ – ఇనప్పెట్లోని డబ్బు వలె వాడుకోకు, స్నేహాన్ని వాడనీయకు! నేను వ్రాతగాణ్ణయి నందున వారిని పదాల పూలరేకుతో రసాస్వాదనం చేస్తూంటాను. ఒంటికి మించిన ఆనందాన్ని భ(త్ర)రిస్తాను.

వ్రాయడమే నా ఆరాధనం – వ్రాయడం వినా తెలియనితనం చేతకానితనం. ●

If you want Comfortable Stay - Stay at

badam group

BADAM BALAKRISHNA HOTEL

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

వశీకరణ కవచం

ధర రూ. 1000/- మాత్రమే — Vasikarna Kavacham

ఇంట్లో పిల్లలు మీ మాట వినడంలేదు. మాటకు మాట సమాధానం ఇస్తున్నారు. తల్లితండ్రులంటే భయభక్తులు వుండటంలేదు. ఏం చేయాలి? భార్య భర్తమాట వినదు, భర్త భార్య మాట వినడు.. ఏం చేయాలి? ప్రేమికుల్లో ఒకరిమాటకు మరొకరు విలువ ఇవ్వడంలేదు.. ఏంచేయాలి? ఆఫీసులో మీ పై అధికారి మీ సహనాన్ని పరీక్షిస్తున్నారు. వారి మెప్పు పొందాలంటే ఏం చేయాలి. డబ్బు తీసుకున్న బాకీదార్లు అనుకున్న సమయానికి తిరిగి చెల్లించడం లేదు.. ఏం చేయాలి? విద్యార్థులకు చదివినది గుర్తుండటంలేదు.. ఏం చేయాలి? అవివాహితులకు వివాహయోగం త్వరగా కలగటంలేదు.. ఏం చేయాలి? వీటన్నిటికీ ఒకే సమాధానం వశీకరణ కవచ ధారణ. ఇచ్చట జయమేనందు శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM BAKTHITODAY

: 09840259871, 04424837505

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

సంస్కృతినెరింగినవాడు "ఎస్" దశరథరామరెడ్డి "నో" నోము పట్టలేదు!!

గోటేటిని సత్కరిస్తూ

సంస్కృత పండితుడు; సంస్కృతినెరింగినవాడు; సంస్కృతీ ఉద్దీపకుడు విద్వాన్ 'ఎస్' దశరథరామరెడ్డి 'ఎస్సార్' బి.సి.సి. విద్యాసంస్థల్లో పనిచేయడంవల్లనేమో – ఏ సాహితీ సమావేశానికి పిలిచినా 'ఎస్' అంటూ వస్తాడు. ఉద్యోగ 'పదవీ' విరమణం చేసినా, తానుగా కూర్చున్న సేవా సింహాసనముల్ని వీడలేదు; వసివాడనీయలేదు. అందరితోనూ కలిసిపోతాడు, అందరిలోను తానొకటి అంటాడు. ఇది 'విద్వాన్'ల లక్షణం! ఎంతమంది 'విద్వాన్'లీ లక్షణ లక్ష్యపరులో నాకు తెలియదు.

నాకు పరిచయం లేనివాడు; ప్రముఖాంధ్ర నా అభిమాన పత్రిక. మీరు ఉచితంగా పంపిస్తూన్న 'ప్రముఖాంధ్ర' పత్రికకు 'లక్ష రూపాయల నిధి'ని సేకరించి తెస్తాను – అంటూ పరిచయం చేసుకుని సన్ని(స్నే)హితుడయ్యాడు. అప్పుడు 'లక్ష'కూ 'వాల్యూ' ఉండేది; లక్ష్యానికీ 'వాల్యూ' ఉండేది. అలాటి 'లక్ష' సేకరణే 'లక్ష్యం'గా విజయుడైన దశరథరామరెడ్డి ఎనిమిది పదుల వయసు పైవాడు, పైబడే వయసు పద్మవ్యూహాన్ని ఛేదించుకుని పలు సాహితీ కార్యక్రమాల్లో పాల్గొంటూన్నట్లీవల పత్రికల్లో చదివి ఆనందిస్తున్నాను.

దశరథరామరెడ్డి దేహధారుఢ్యాన్ని, మనోదారుఢ్యంతో జయిస్తూన్నాడు. డి.జి. వైష్ణవ కళాశాలలోని 'అష్టావధాన కార్యక్రమంలో కుర్చీమీద విశ్వనాథ సత్యనారాయణ గారిలా, నిటారుగా, దర్జాగా కూర్చోవడం అస్మదీయుని ఆనందం ఉబ్బితబ్బిబ్బు చేసింది. ఈ సైనింగ్ స్టార్ ఎప్పటికీ సైనింగ్ స్టార్ కావాలని 'ప్రముఖాంధ్ర' ఏడుకొండల తేడును ప్రార్థిస్తుంది.

తెలుగు సినిమా! హీరోలను తయారుచేసింది! హీరోను చూచుకుని సినిమా కథను తయారుచేసారు!

ఎనిమిది, దశాబ్దాల తెలుగు చిత్రసీమలో ఈ 5గురునీ తలదన్నే నటులు రాలేదు!!!

తెలుగు సినిమా రంగ కాన్తులు 'భక్తప్రహ్లాద' చిత్రం నుంచీ ప్రారంభమైంది. తెలుగు దర్శకుడే దక్షిణాదిన తొలి దర్శకుడు. ఆయనే హెచ్.ఎం.రెడ్డి. ఆయన ప్రారంభంలో తీసిన చిత్రాలు ప్రఖ్యాతిగన్న పద్యనాటకాలు, ఆ నాటకాలలో నటించినవారినే – సినిమాల్లో నటింపచేసారు. అప్పుడు పద్యనటుల అవసరం యెక్కువగా ఉన్నది. ప్లేబ్యాకు పద్ధతి లేదు, దృశ్యంతోపాటు శబ్దం కూడా సెల్యూలాయిడ్ ముద్రింపచేసుకునేది. సాంఘిక చిత్రాలయుగం వచ్చిన తరువాత 60-70దశకాలలో – 80లో కూడా) దృశ్యోకరణంతో, మాటల్ను కూడా ఏకకాలంలో ముద్రించేవారు. పాటలు పాడే ప్లేబ్యాకు పద్ధతి ఏర్పడింది.

తెలుగు సినిమా గొప్పదనాన్ని ఎందరో నటులు తీర్చిదిద్దారు. స్టార్‌డమ్ ప్రాధాన్యం కూడా వారివలెనే వచ్చింది. ఎంతగా హీరోయిజమ్ విజృంభించినా శత చిత్ర సంవత్సరం జరుపుకొనే పండుగ వచ్చినా, చివరివరకూ హీరోలుగా నిలబడ్డవారు ఏ.నాగేశ్వరరావు, ఎన్టీ రామారావు, ఎస్వీ రంగారావు, శోభన్‌బాబు, కృష్ణగారలే ఇటు పరిశ్రమ అటు ప్రేక్షకులచే ఏలబడ్డారు. కృష్ణగారిప్పటికీ హీరోయే. ఏ. నాగేశ్వరరావు, ఎన్టీ రామారావు, ఎస్వీ రంగారావు, శోభన్‌బాబులు చివరి శ్వాస వరకూ హీరోలుగానే నటించారు. ఎస్వీ రంగారావు హీరో – ఆయన నటనా, సంభాషణా తీరు (ఆంగిక, వాచక సౌరు) లెవ్వరికినీ రాలేదు. ఆయన 'కీచక' పాత్ర, 'నర్తనశాల' చిత్రానికి విదేశీ విలువ తెచ్చింది. రంగారావు ననుకరించే నటులు వచ్చారుగానీ, ఆయనలా నటించే నటులు రాలేదు. వారిని తలదన్నే నటులే రాలేదు. వారిలో కొందరు మనల్ని విడిచిపెట్టి పోయినప్పటికినీ, వారిని అభిమాన సంఘాల వారు విడిచిపెట్టలేదు.



తెలుగు సినిమా హీరోలందరూ అందాల బాలరాజులు, అపురూపపు నటులు. వచ్చీరాని మాటలతో తమిళ చిత్రాల్లో నటించారు. నటించనివారు కూడా తమిళుల అభిమానాన్ని పొందారు.

వీరిలో ఎస్వీ రంగారావు తెలుగు తమిళ చిత్రాల్లో సరిసమంగా నటించారు. సంభాషణ చతురితలో, పాత్ర పోషణలో సరిసము లెవరూ లేరనిపించారు. ఆరోజుల్లో చిత్తూరి వి.నాగయ్య అంత ప్రాభంగానూ నటించారు. తెలుగు తమిళ చిత్రాల్లో అద్భుత పాత్రలను ధరించారు. అప్పుడెవరూ అందుకోని లక్ష రూపాయల పారితోషికాన్నందుకున్నారు, ఏవి లాభం మధ్యలోనే మధ్యాహ్న మార్తాండునిలో కాన్తిని కోల్పోయారు.

అమరపురి కేగిన అక్కినేని, ఎన్టీ రామారావు, ఎస్వీ రంగారావు, శోభన్‌బాబుల్లను మించిన ప్రతిభగల ప్రాభవ నటులు రాలేదు. మనం ఆశాజీవులం కాబట్టి ఎదురుచూద్దాం. ●

SRI RAJARAJESWARI JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
The Purest Treasurer Mortal Times
Afford is Spotless Reputation

అద్దరి విజయవాడనీ, ఇద్దరి గుంటూరునీ కృష్ణమ్మ కలుపుతుంది ఇద్దరినీ!

ప్రకృతి రమణీయాకృతిని వికృతం చేయవద్దు!

పంట పొలాలందు ఆవాసములొద్దు! - పుడమి రక్తం చిందితే నీరు ఇంకిపోతుంది!!

- దేవతలు దీవనెలందిన భూమి! జాతిజ్యోత్స్నంతో ఎడతెరిపై పాకున్నది!! మనిషి మేలుకోవాలి! మనోహరాకృతి రమణీయతను పెంచాలి!

పాశ్చాత్య పిశాచం మనల్నావరించింది. అంతస్తుల కంతస్తుల భవనాల నిర్మాణంపై ఆసక్తి పెరిగింది. చరితన కలికితురాయిగా భాసిల్లినవన్నీ భూస్థాపితమవుతున్నాయ్. పారే నదుల తీరాలను పూడ్చేస్తున్నాం. అక్కడ కూడా భవనాలను కట్టేస్తున్నాం. భవనాలే భువనానికెగసిపోతుంటే సూర్యుడెక్కడుంటాడు, చంద్రుడెక్కడుంటాడు, వెల్తురెక్కడుంటుంది, వెలుగెక్కడుంటుంది! మేఘాలెక్కడ తిరుగుతాయి గాలి యెక్కడ వీస్తుంది! వర్షాలు కురుస్తాయా! పంటలు పండుతాయా? పంట భూములన్నీ జనవాసాలైతే తిండిగింజలు యెక్కడ! గుడ్డ యెక్కడిది! కూడూ, గూడూ, గుడ్డా లేకుండా ఎందరు వీధిని పడతారో! ఎటుచూచినా భవనాలు హరించుకుపోయిన హరితవనాలు! కళావిహీనమైన ప్రకృతిని చూడలేక చూపులుడిగిపోతాయేమో! రాష్ట్రం కోసం పోరాడిన రైతులు, రౌతులై ఋతుపవనల కడ్డురాకండి. కోట బురుజులు కూలినట్టు, కోట్లాది ప్రజల కూడూగుడ్డా లేకుండిపోతుందని గ్రహించండి. తెలుగు తల్లి చేతిలోని అమృత కలశోదకాన్ని మరో చేతినున్న వరి వెన్నులను కాపాడడంలో ప్రభుత్వ బాధ్యతా ఉన్నది, ప్రజల బాధ్యతా ఉన్నది. నాయకులేవీ తెలివితక్కువవారు కాదు, అనుభవం పండినవారు. పాలనాదక్షత ఎరింగినవారు! విజ్ఞతతో ఆలోచించగలరు అనే నమ్ముతున్నాం!

మీ రాష్ట్రం మీకు వచ్చింది మద్రాసునుండి వెళ్ళిపోండి' - ఆత్మాభిమానం కల ప్రకాశం పంతులుగారు వెంటనే కర్నూల్ను రాజధాని చేస్తూ, గుంటూరులో హైకోర్టును యేర్పరుస్తూ వెళ్ళిపోయారు! అప్పుడు రాజధాని యెలాగా, నిర్మించుకుందామా నిర్మించుకోగలమా అనే ఆలోచన చేయలేదు, పాలనకేవీ ఇబ్బంది కలుగలేదు.

కొత్త రాష్ట్రం సీమాంధ్ర రాష్ట్రం అప్పటి పాలకుల అన్యాయానికి గురియైంది. వసతుల విషయం, వనరుల విషయం వారాలోచించకుండా వెళ్ళిపోయారు. కొత్త రాష్ట్రం అనేక యిబ్బందుల్లో ఉన్నది. ఉద్యోగులకు జీతాలు యివ్వలేని పరిస్థితుల్లో ఉంటూ వేల కోట్ల రూపాయలతో రాజధాని నిర్మించడం సాధ్యం కాదు.

అయితే యిప్పటి ప్రభుత్వానికి సకల సౌకర్య సంయుక్తంగా ఎదిగిన విజయవాడ గుంటూరు నగరాలున్నాయి. కృష్ణా నదికి యిబ్బంది కలుగనీయకుండా, అద్దరినీ, ఇద్దరినీ ఉన్న వసతులతో, వనరులతో భవనాల్లో రాజధానీ కార్యాలయాల నేర్పరచుకోవచ్చు, సీమాంధ్ర ప్రభుత్వానికి ఇలాంటి యిబ్బందులు కొత్తవి కావు. మద్రాసు వాళ్ళు వెళ్ళమంటే కర్నూలు వెళ్ళారు. హైదరాబాదు నుంచీ వెళ్ళమంటే కృష్ణా గుంటూరుల్లో అరవిచ్చిన పద్మంల్లా అభివృద్ధి చెందిన పట్నాలున్నాయ్ ఎందరెందరో నాయకులుగా తయారైన మేధావులున్నారు, శాస్త్రజ్ఞులున్నారు. వ్యవసాయ కుటుంబం నుంచీ వచ్చిన చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు; పరిణతి చెందిన అమాత్యులున్నారు. వారెవరికీ సాలుకు మూడు పంటలు పండే పొలాల్లో భవంతులు కట్టుకోకూడదని తెలియదా? సింగపూరు వారికీ జపానువారికీ తెలియకపోవచ్చు. తెలివిగల తెలుగు ప్రభువులందరూ జిందాబాద్!

శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

91 పదునైదవ అధ్యాయము - పురుషోత్తమప్రాప్తియోగము

'సత్త్వ సంశుద్ధిః' - 'శుద్ధిః' అని చెప్పక 'సంశుద్ధిః' అని చెప్పుటవలన చిత్తము అత్యంత నిర్మలముగా నుండవలెనని భావము. మనస్సునందేలాటి ప్రాపంచిక సంకల్పములకు, మలిన సంస్కారములకు పాపములకు చోటీయరాదు. నిర్మలదర్పణమందే ప్రతిబింబము స్పష్టముగ గోచరించునట్లు నిర్మల చిత్తముననే ఆత్మ చక్కగ స్ఫురించగలదు.

'జ్ఞానయోగ వ్యవస్థితిః'- భగవానుడు గీతలో అనేక యోగములను గూర్చి బోధించినను, అచటచట జ్ఞానయోగాధిక్యతను వెల్లడించుచునేయున్నారు. (ఆత్మజ్ఞానానుభూతియే అన్నిటియొక్క పరమావధిగనుక) కనుకనే దైవసంపదలో ప్రారంభములోనే దానిని గూర్చిన ప్రస్తావనను లేవనెత్తిరి. 'సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే' అనునట్లు అన్ని కర్మలు, అన్ని యోగములను తుదకు జ్ఞానమందే పర్యవసించుచున్నవి. కాబట్టి, అట్టి జ్ఞానయోగమందు దృఢస్థితిని సంపాదించ వలసినదిగా భగవాను డిచట నాదేశించుచున్నాడు.

'దానం'- భూదానము, సంపద్దానము. అన్నదానము, జలదానము. శ్రమదానము, విద్యా దానము, జ్ఞానదానము- ఇవన్నియు దానములలో జేరినవే.

'దమశ్చ'- 'శమ' మను అంతరేంద్రియ నిగ్రహము 'సత్త్వసంశుద్ధి' అను పదముల ద్వారా ఇదివఱకే పేర్కొనబడియుండుట వలన ఇచట 'దమ' మను బాహ్యేంద్రియ నిగ్రహము మాత్రమిపుడు చెప్పబడినవి. ఇంద్రియ నిగ్రహము లేనిది పరమార్థ రంగమున ఎవరును ముందునకు పోజాలరని ఘంటాపథముగ చెప్పవచ్చును. కనుకనే గీతలో శమ, దమములకు సముచితస్థాన మొసంగబడుచునున్నది.

'యజ్ఞశ్చ' ఇచట యజ్ఞమనగా తపోయజ్ఞము, యోగయజ్ఞము, స్వాధ్యాయ యజ్ఞము, జ్ఞానయజ్ఞము మున్నగునవి మాత్రమేయని గ్రహించవలెను.

'స్వాధ్యాయః' - గీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, యోగవాసిష్ఠము, భారత, భాగవత రామాయణములు - ఇత్యాది ఆధ్యాత్మిక ఉద్గ్రంథములను పఠించి అందలి సారమును మననము చేయుట స్వాధ్యాయ మనబడును.

'తపః' - తపస్సనగా తల క్రిందబెట్టి కాళ్ళు పైనబెట్టుకొని యుండుట కాదు. గీత 17వ అధ్యాయమున చెప్పబడిన శారీరక, వాచిక, మానసిక తపస్సులని భావము.

'ఆర్జవమ్'- శరీరము, వాక్కు, మనస్సు- అను మూడింటితోను ఏకరీతిగా వర్తించుట - అనగా త్రికరణ శుద్ధి గలిగియుండుటయని అర్థము. విషజంతువులగు సర్పాదులు వక్రగతి గలిగియుండును కావున వక్రస్వభావము గలిగియుండు మానవులున్ను విషజంతువులతో సమానులే యగుదురు.

'అహింసా' - శరీరముతో, వాక్కుతో, మనస్సుతో, ఏ ప్రాణికి హింస చేయకుండుట, ఏ ప్రాణిని బాధింపకుండుట.

'సత్యం' - (1) శరీర వాఙ్మనంబులతో అసత్యమాడకుండుట.

(2) సత్యవస్తువగు పరమాత్మయందు నిలుకడ గలిగియుండుట

'అక్రోధః' - క్రోధము చాలా చెడ్డగుణము. పరమార్థ సాధకునకేకాదు. ప్రతి మానవునికిని అది యెంతయో కీడొనర్చగలదు. అది ఆవహించినపుడు మనుజుడు కల్లు త్రాగినవాని చందమున నుండును. ఆ 'కైపు'లో యుక్తాయుక్తములను విస్మరించి యతడు అధఃపతనము నొందును. కాబట్టియే 'క్రోధాద్భవతి సమ్మోహః... ప్రణశ్యతి' - అని దీని ఆగడమును గూర్చి భగవాను డిదివఱకే విపులముగ తెలిపియుండెను. క్రోధము రజోగుణసంబంధమగు దుర్గుణము.కావున అది మనుజుని యావేశించు నపుడతని కండ్లెఱ్ఱబడును. దేహమంతయు చెమటబట్టును. తుదకు వికృతరూపుడై, దాదాపు రాక్షసునివలె మారిపోవును. ఇక్కారణమున పరమార్థోన్నతికి క్రోధ రాహిత్యాము (అక్రోధము) ఒక గొప్ప ఆవశ్యకతయై యున్నది. కనుకనే యది దైవసంపదయందు పేర్కొనబడినది.

'త్యాగః'- 'త్యాగేనైకే అమృతత్వమానశుః' - త్యాగమువలననే మోక్షము సిద్ధించును అని ఉపనిషత్తులు ఘోషించుచున్నవి. దృక్ - స్వరూపమగు ఆత్మను, భగవంతుని అవలంభించి, దృశ్యవస్తువులగు విషయసమూహములయం దాసక్తిని త్యజించుటయే త్యాగము. దుర్గుణములను, దుస్సంస్కారములను, దుష్ట సంకల్పములను, విషయవ్యామోహమును, కర్మఫలమును త్యజించుటయే వాస్తవమగు త్యాగము. 'ఇదియే అంతరత్యాగము. బాహ్య త్యాగముకంటె అంతరత్యాగము శ్రేష్ఠమైనది.

'శాంతిః'- చిత్తము శాంతి యుతముగ నుండవలెను. కల్లోల సముద్రమువలె నుండరాదు. సంకల్పములచే కొట్టుకొనుచుండరాదు. చిత్తము పరమాత్మయందు లయించినపుడే పూర్ణశాంతి సంభవించును. శాంతిలేనివానికి సుఖముండదు. (అశాంతస్య కుతస్సుఖమ్). భగవదాశ్రయము, దృశ్యవిషయ సంకల్ప వివర్జనము శాంతికి ఉపాయములు.

'అపైశునమ్' - ఇతరుల దోషములను లెక్కింపకుండుట, చాడీలు చెప్పకుండుట పరులగుణములతో మనకు పనియేకాని పరులదోషములతో గాదు. జనులు తమ తమ హృదయములందు దాగియున్న కోటానుకోట్ల దోషములను ముందు నిర్మూలించుకొనిన చాలును. ఇతరుల దోషములను లెక్కింపవలసిన పనిలేదు.

'దయా భూతేషు' - సమస్త ప్రాణికోట్లయెడల దయగలిగియుండుట' సాధకునకొక అత్యవసరమైన సుగుణముగనుక దానిని గూర్చి గీతయం దనేకచోట్ల ప్రస్తావించ బడెను. బ్రహ్మజ్ఞానమను మందుకు భూతదయ యను పథ్యము ఉండియే తీరవలెను. అపుడే ఆ మందు చక్కగా పనిచేయును. కాబట్టి భక్తి, జ్ఞాన వైరాగ్యాదులతో భూతదయను గూడ సాధకులు బాగు నభ్యసించవలయును.

'అలోలత్వమ్' - ఇంద్రియలోలత్వము లేకుండుట, విషయచాపల్యము వదలి యుండుట; ఇంద్రియములయొక్క శక్తియంతయు విషయభోగములందు వ్యర్థమైపోయినచో ఆత్మచింతనాదులం దది సమర్థమై యుండజాలదు. కావున ప్రత్యాహారముచే ఆయా యింద్రియములను విషయముల నుండి మఱలించి, ఆత్మయందు స్థాపించవలెను. మనస్సు చపలత్వము లేకయుండవలెను.

'మార్దవమ్' - మాటయందు, చేష్టయందు కాఠిన్యము చూపక మృదుత్వము గలిగి యుండవలెను. పరుషత్వమును వీడవలెను. ఇది సాత్త్విక గుణ సంపన్నుని లక్షణము.

'హ్రీః' - (సిగ్గు) (1) పాపకార్యములు చేయుటయందు సిగ్గుగలిగి యుండ వలెను. (అనగా వానిని చేయరాదు)

(2) 'నేనింతవఱకు పరమార్థక్షేత్రమున ఏమియున్నతిని బొందితిని?' అని ప్రశ్నించుకొని, ఉన్నతిబొందనిచో సిగ్గుపడవలెను.

(3) మహనీయులను, అనుభవజ్ఞులను సాధుమహాత్ములను, భక్తులనుగాంచి, తన సాంసారిక- అవనతిని తలంచుకొని సిగ్గునొందవలెను. మఱియు వారివలె ఉన్నత పారమార్థిక శిఖరము నధిరోహించుటకు పట్టుదలతో ప్రయత్నించవలెను.

(తరువాయి వచ్చే సంచికలో)